ప్రజాశక్తి
శనివారం 8 ఏప్రిల్ 2023 8 పేజీలు
ప్రకాశం బాపట్ల





నయవంచకులకు అధికారం కట్టబెడితే..

పథకాలన్నీ నిలిచిపోతాయి..

- 'జగనన్నే మా భవిష్యత్తు' అని ధైర్యంగా చేస్తున్న ఏకైక పార్టీ వైసిపి..
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్



మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రతిపక్షాలకు, నయవంచకులకు అధికారాన్ని కట్టబెడితే సంక్షేమ పథకాలన్నీ నిలిచిపోతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జనం మెచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని, జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని ధైర్యంగా చేస్తున్న ఏకైక పార్టీ వైసీపీ అని తెలిపారు. యర్రగొండపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ మా భవిష్యత్తు జగనన్నే అనే కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మంది 14 రోజులు ప్రతి కుటుంబానికీ వెళ్లి సర్వే చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి మీకు మేం చెప్పింది చేశాం, సంతృప్తిగా ఉన్నారా, ఉంటే మాకు మద్దతివ్వండి.. మా జగనన్నకు అండగా నిలబడండి.. అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ దేశంలో ఏ పార్టీ కూడా ధైర్యంగా చేయలేని కార్యక్రమం ఇది అని పేర్కొన్నారు.

తోడేళ్లు గుంపుగా వస్తాయి..

ప్రతిపక్షాలన్నీ కలిసి తోడేళ్లలా గుంపులా వస్తాయని మంత్రి సురేష్ తెలిపారు. జగన్ మాత్రం సింహంలా సింగిల్‌గా పోటీ చేస్తారన్నారు. ప్రతిపక్ష పార్టీలు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాయన్నారు. అలవి గాని హామీలిస్తూ వైసిపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపిలు దొంతా కిరణ్ గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాములు నాయక్, క్రీడా వికాస కేంద్రం అభివృద్ధి కమిటి అధ్యక్షుడు నర్రెడ్డి వెంకటరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్లిష్టత తీవ్రం

- బిల్లుల కోసం అన్నింటా ఒత్తిళ్లు
- మంత్రులు, ఎమ్మెల్యేలకు నిత్యం ఇదే సమస్య
- కొత్త పనులు చేపట్టేందుకూ ముందుకు రాని కాంట్రాక్టర్లు



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నీళ్లు సరఫరా చేసినందుకు ఇంతవరకూ బిల్లులు ఇవ్వలేదంటూ పెద్దారవీడులో నాలుగు రోజుల క్రితం మంత్రి ఆదిమూలపు సురేష్‌ను పాలకపక్ష మండలస్థాయి నేతలు గట్టిగా విన్నవించుకున్నారు. మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని, అన్నీ ఇస్తామని మంత్రి ఏదో సమాధానం చెప్పి వెళ్లారు. నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

శుక్రవారం నాడు ఒంగోలు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలోనూ చేసిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదని కార్పొరేటర్లు కొందరు వాపోయారు.

మండల సమావేశాల్లోనూ ఇదే గోల. పనులు చేసి నెలలు కావస్తున్నా బిల్లులు రావడం లేదని సభ్యులు వాపోతున్నారు. అప్పులు కట్టలేకపోతున్నామంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాంట్రాక్టర్లు నిత్యం మంత్రులు, ఎమ్మెల్యేల వద్ద కూడా ఇదే తరహాలో బిల్లుల కోసం తిరుగుతున్నారు. 'మా సంగతి చూడండయ్యా..' అంటూ వాపోతున్నారు. కొందరు వడ్డీలు కట్టలేక పరారీలో ఉన్నట్లు చెబుతున్నారు.

ఇలా జిల్లాలో అన్ని రంగాల్లో చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు, పాలకపక్ష నేతలు అవస్థలు పడుతున్నారు. ఎన్ని వందల కోట్లు ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి. చేసిన పనుల తాలూకు బిల్లులన్నీ సిఎఫ్ఎంఎస్ పద్ధతిలో ఇస్తారు. అన్నీ ప్రభుత్వానికి నివేదిస్తే ప్రాధాన్యతా క్రమంలో వాటిని విడుదల చేస్తున్నారు. సిఫార్సులుంటే ఎంతో కొంత ఇస్తున్నారు. సాధారణంగా రావాలంటే మాత్రం గగనంగానే మారింది. ప్రస్తుతం ఆర్థిక సంక్లిష్టత రోజురోజుకూ పెరుగుతోంది. నెలలో ఒకటో తారీకున ఇచ్చే పింఛన్లకు డబ్బులు రావడం లేదు. ఆలస్యం అవుతోంది. ఉద్యోగుల వేతనాలు అందడం లేదు. ఇవన్నీ ఒకెత్తయితే చేసిన పనులకు బిల్లులు రెండేళ్ల నుంచి రావడం లేదు. సంక్షేమ పథకాలకు బటన్ నొక్కుడు కార్యక్రమాలకే పడుతున్నాయి. వాటికి సంబంధించిన లబ్ధిదారులకు మాత్రం ఇస్తున్నారు. వారితోనే సంబరాల కార్యక్రమాలు పెట్టిస్తున్నారు. ఇచ్చేది ప్రభుత్వం నుంచి ప్రజల సొమ్మే.. వాటికీ పాలాభిషేకాలు చేయిస్తున్నారు. బతికి ఉన్న వారి ఫొటోలు పెట్టి లబ్ధిదారులను తరలించి పాలాభిషేకాలు చేయిస్తున్నారు. ఇదొక తంతుగా సాగుతోంది. ఇతర ప్రభుత్వ పనులు చేసిన వారికి మాత్రం బిల్లులు రాక నెత్తిన గుడ్డవేసుకున్నారు. రైతు భరోసా భవనాలు, పాలకేంద్రాలు, సచివాలయ భవనాలు అన్నీ సగంలోనే ఆగిపోయాయి. భారీగా చెల్లింపులు నిలిచిపోయాయి. ఊరి చివర అన్నీ అసంపూర్తిగానే కనిపిస్తున్నాయి. ఒక్కో భవనానికి రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు పెట్టి బిల్లులు రాక వదిలేశారు. కొన్నిచోట్ల కాంట్రాక్టర్లు వాటికి తాళాలు కూడా వేసుకుని వెళ్లిపోయారు. 5 శాతం భవనాలు కూడా పూర్తవ్వలేదు. పూర్తిగా చేసినా బిల్లులు రావనే ఆందోళనతో నిలిపేశారు. వీటికి రూ.200 కోట్లకు పైగానే చెల్లింపులు జరగాల్సి వుంది. తాగునీరు సరఫరా చేసిన ట్యాంకర్లకూ చెల్లింపులు లేవు. ఇవి కూడా రూ.80 కోట్లకు పైనే ఉన్నట్లు సమాచారం. గతంలో డిఆర్‌సీలోనూ, జడ్పీ సమావేశాల్లోనూ ▶ 6లో

12న సిఎం జగన్ మార్కాపురం రాక..

సభాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులు



సభాస్థలిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, పోలీసులు

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 12న మార్కాపురం వస్తున్నారు. ఈ మేరకు అధికారులకు శుక్రవారం సమాచారం అందింది. ఇబిసి నేస్తం పథకం మార్కాపురం నుంచి ప్రారంభిస్తారని తెలిసింది. ఈ సందర్భంగా అవసరమైన సభా ప్రాంగణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంతో పాటు ▶ 2లో



ఆస్తి కోసమే చెల్లెలి హత్య

- రూ.10 లక్షల సుపారీతో హత్యకు సోదరుడి పథక రచన
- కిరాయి హంతకుల అరెస్టు
- ఎస్‌పి మల్లికగర్గ్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఆస్తిని తన పేరుపై తల్లితో వీలునామా రాయించుకొని.. అవసరాల కోసం ఆస్తిని అమ్ముకోనీయకుండా అడ్డుపడుతుందనే కక్షతో చెల్లెలిని కిరాయి హంతకులతో అన్నే హత్య చేయించాడని ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. హత్యకు పాల్పడిన కిరాయి హంతకులను, హత్య చేయించేందుకు సుపారి ఇచ్చిన వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. స్థానిక ఎస్‌పి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

ఈ నెల నాలుగున కనిగిరి టౌన్‌లోని కాశీనాయన వీధిలో నివాసముండే ఓలేటి సుశీల గొంతు కోసి.. హత్య చేసిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతురాలు సుశీల, శ్రీనివాసులు అన్నాచెల్లెళ్లు. సుశీల తన మేనమామకు ఇచ్చి పెద్దలు వివాహం చేశారు. మనస్పర్థల కారణంగా వారిద్దరూ విడిగా ఉంటున్నారు. సుమారు ఏడు సంవత్సరాల నుండి సుశీల తన తల్లి వద్ద కనిగిరిలోనే నివాసముంటోంది. శ్రీనివాసరావుకు భార్య దూరమై.. ఒంటరిగా ఉంటున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వ్యాపారంలో సుమారు రూ.50 లక్షల మేర అప్పులపాలయ్యాడు. తన తల్లి వద్ద ఉన్న ఆస్తిని సుశీల ఆమె పేరు మీద వీలునామా రాయించుకుంది. ఆ ఆస్తిని అమ్మేందుకు శ్రీనివాసరావు ఎంత ప్రయత్నించినప్పటికీ చెల్లెలు సహకరించలేదు. దీంతో ఆమెపై కక్ష పెంచుకున్న శ్రీనివాసరావు ఎలాగైనా ఆమెను అంతమొందించాలని భావించాడు. దీంతో అతని స్నేహితురాలైన బత్తుల లలిత సహకారంతో విజయవాడకు ▶ 6లో

పరీక్ష విధుల్లో నిర్లక్ష్యం వహించారని

ముగ్గురు ఇన్విజిలేటర్ల సస్పెన్షన్

ప్రజాశక్తి-బాపట్ల

పదోతరగతి పరీక్షల నిర్వహణలో వేర్వేరు చోట్ల నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఇన్విజిలేటర్లను విద్యాశాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. శుక్రవారం బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. పదోతరగతి పరీక్ష కేంద్రాల్లో రెండో రోజు గురువారం హిందీ పరీక్ష నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా 40 కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పర్యవేక్షించారు. పదో తరగతి పరీక్ష హాలు కిటికీ వెనుక చీటీ కాపీలు దొరకటంతో.. నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పిట్టలవానిపాలెం మండలం, చందోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం ఇన్విజిలేటర్ బి.నాగాంజనేయులును(ఎస్‌జిటి ఎం.పి.యు.పి. స్కూల్, పిట్టువారిపాలెం) సస్పెండ్ చేశారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరిటెండెంట్ ఆర్.వి.సుబ్బారావు, (స్కూల్ అసిస్టెంట్, మంతెనవారిపాలెం), డిఒ కె.శ్రీనివాసరావు (స్కూల్ అసిస్టెంట్, ఖాజీపాలెం)లను పరీక్ష విధుల నుండి తొలగించారు.

'ఓపెన్'లో ఇద్దరు..

గురువారం మధ్యాహ్నం జరిగిన ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరిగిందని, దీనికి నిర్లక్ష్యమే కారణమని బాపట్ల మండలం, వెదుళ్ళపల్లి ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల, పరీక్షా కేంద్రంలో ఇద్దరు ఇన్విజలేటర్లు బి. వెంకటేశ్వర్లు, (ఎస్ జి టి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కేశవరప్పాడు), కె.ప్రసాద్ (ఎస్‌జిటి, మునిసిపల్ ప్రాథమిక పాఠశాల, బాపట్ల పట్టణం నరాలశెట్టివారిపాలెం)ను సస్పెండ్ చేసినట్లు డిఇఒ తెలిపారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ కె.అనిల్ కుమార్, (స్కూల్ అసిస్టెంట్, ముత్తాయపాలెం), పరీక్ష హాలు డిఓ విజయరాజు(స్కూల్ అసిస్టెంట్, యాజలి)ను పరీక్ష విధుల నుండి తొలగించామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామంలోని అంకాలమ్మ దేవస్థానాన్ని కనిగిరి ఎమ్మెల్యే బుర్రామధుసూదన్‌యాదవ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏరువారిపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో సర్పంచి దమ్ము వెంకటయ్య, ఎంపిటిసి రమణారెడ్డి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : హనుమంతునిపాడు మండలం నందనవనం పంచాయతీ పరిధిలోని మంగంపల్లిలో మంగమ్మతల్లి తిరునాళ్ల వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవనం కష్ణారెడ్డి, మద్ది తిరుపతయ్య, ఆదినారాయణ పాల్గొన్నారు.

12న సిఎం జగన్ మార్కాపురం రాక

(మొదటిపేజీ తరువాయి)

ఎస్‌వికెపి డిగ్రీ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. ఈ రెండింటిలో ఏదొక దాన్ని ఎంపిక చేయనున్నారు. తొలిసారిగా సిఎం హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి మార్కాపురం వస్తున్న సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సభకు భారీగా మహిళలు వస్తారని అధికారులతో చెప్పారు. అవసరమైన ఏర్పాట్లను చూడాలని కోరారు. స్థల పరిశీలనలో మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ ఎం.కిశోర్‌కుమార్, సిఐ ఎం.భీమానాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి వెంట ఆయన సోదరుడు కుందురు కృష్ణమోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ షంషీర్‌అలిబేగ్, ఎఎంసి చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

బాలినేనిని కలిసిన గోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి నియోజకవర్గ వైసిపి నాయకుడు మూలే గోపాల్‌రెడ్డి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. జగనన్నను మళ్లీ సిఎంను చేసుకొనేందుకు తాము కృషిచేస్తున్నట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో నెలకొన్న పార్టీ స్థితిగతులను గురించి బాలినేనికి వివరించారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న మూలే

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EA.38/2023, in
EP.124/2022, in
OS. 390/2018

పోతినేని హనుమంతరావు... డిక్రి హోల్డర్ /DHR
వర్సెస్
పోకల శివశంకర వరప్రసాదరావు ....జె.డి.ఆర్
To
జె.డి.ఆర్ పోకల శివశంకర వరప్రసాదరావు
తండ్రి రఘునాథరావు, డోర్ నెంబర్ 7-670(4) 3వ ఫ్లోర్,A2, వాణి కిరణ్ టవర్స్, 5వ లైను గాంధీనగర్ ఒంగోలు ,అని వారికి,

ఒంగోలు SBI, టౌన్ బ్రాంచ్ లోని నీకు రావలసిన మొత్తము ను జప్తు చేసి ఈ డిక్రి బాకీ కింద ఈ కోర్టుకు పంపవలసినదిగా అర్జీ దాఖలు చేసుకున్నందుకు నీ అభ్యంతరముల నిమిత్తం తేదీ 21-04-2023 నఉదయం 10 గంటల 30 నిమిషాలకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ అభ్యంతరములు తెలుపుకొనని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ముదివర్తి రాఘవరావు AP442/1979
పెళ్లూరి వసుంధర AP2163/2010
అడ్వకేట్స్, సీతారాంపురం, ఒంగోలు

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.164/2017
ఇన్
OS No : 156/2021

మేదరమెట్ల శంకరారెడ్డి **...డి.హెచ్.ఆర్**
వర్సెస్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ మినిస్ట్రీ ఆఫ్ మైనర్ ఇరిగేషన్ రిప్రజెంటేడ్ బై ఇట్స్ సెక్రటరీ అండ్ అదర్స్ **.....జే.డి.అర్స్**

పై కోర్టు వారి ఉత్తర్వుల ద్వారా జప్తు కాబడి వేలం జరగవలసిన జెడి ఆర్ ల తాలూకు స్థిరాస్తి వివరము. ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ ఒంగోలు సబ్ రిజిస్టర్ ఒంగోలు మున్సిపాలిటీ పెళ్లూరు కాలనీ. సర్వే నెం. 68/1 లో య1.78 సెంట్లు ,సర్వేనెం. 68/2 లో య 0.68 సెంట్లు ,సర్వేనెం 68/3 లో య 0.80సెంట్లు, సర్వేనెం.68/4 లో య 4.63 సెంట్లు , సర్వేనెం. 68/5 లో య1. 68 సెంట్లు, సర్వేనెం. 68/6 లో య 2.45 సెంట్లు, సర్వేనెం. 74/1 లో య 3.48 సెంట్లు, సర్వేనెం74/2 లో య 3.44 సెంట్లు, సర్వే నెం. 75/1లో య 0.23 సెంట్లు , సర్వే నేం 75/2 లో య 0.62 సెంట్లు, సర్వే నెం 75/3 లో 2.65 సెంట్లు, సర్వే నెం 75/4 లో య 1.86 సెంట్లు, సర్వేనెం 75 /5 లో య 1.48 సెంట్లు, మొత్తం భూమి విస్తీర్ణం య 25.78 సెంట్లు, యకరం విలువ రూ 3,00,000/- ల చొప్పున డిహెచ్ఆర్ విలువ రూ 77,64,000/- పై విస్తీర్ణముల లో గల భవనముల నిర్మాణములు వివరములు .

1)13000 చ.అ.ల విస్తీర్ణంలో గల ఇరిగేషన్ సర్కిల్ ఆఫీస్ బిల్లింగ్ విలువ రూ.20,00,000/-
2) 6000 చ. అ.లు విస్తీర్ణంలో గల ఎన్.ఎస్.సి డివిజనల్ ఆఫీస్ బిల్డింగ్ విలువ రూ 90,000/-
3) 4000చ. అ. ల విస్తీర్ణంలో గల పిఎఓస్ ఆఫీస్ విలువ రూ 60,000/-
4) 9ఎఈ టైప్ క్వార్టర్స్ ఈచ్ క్వార్టర్1190చ.అ.లు 1190×9=10710చ.అలు విలువ రూ 15,00,000/-
టోటల్ విలువ రూ 1,14,14009/-

హద్దులు

తూర్పు : జిల్లా ఇండస్ట్రియల్ ఆఫీస్ వారి స్థలం కొంతవరకు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి స్థలం కొంతవరకు మరియు పొగాకు గూడెములు. **దక్షిణం:** బైపాస్ రోడ్డు **పడమర :** నవోదయ విద్యాలయ కాంప్లెక్స్ స్థలం .**ఉత్తరం :** NSP క్యాంపు కాలనీ
మార్కెట్ విలువ రూ. 113,29,95,600/-
డి.హెచ్.ఆర్ విలువ రూ. 2,49,06,283/-
అమీనా విలువ రూ. 1,14,14000/-
వేలం వాయిదా తేదీ :25-04-2023
తదుపరి వాయిదా తేదీ : 02-05-2023

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ముదివర్తి రాఘవరావు AP442/1979
పెళ్లూరి వసుంధర AP2163/2010
అడ్వకేట్స్, సీతారాంపురం, ఒంగోలు

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P. 128/2017
ఇన్
OS.No.52/1998

మేదరమెట్ల శంకరారెడ్డి ... డి.హెచ్.ఆర్
వర్సెస్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మినిస్ట్రీ ఆఫ్ మైనర్ ఇరిగేషన్ రిప్రజెంటేడ్ బై ఇట్స్ సెక్రటరీ అండ్ అదర్స్ .....జే.డి.అర్స్

పై కోర్టు వారి ఉత్తర్వుల ద్వారా జప్తు కాబడి వేలం జరగవలసిన జెడి ఆర్ ల తాలూకు స్థిరాస్తి వివరము. ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ ఒంగోలు సబ్ రిజిస్టర్ ఒంగోలు మున్సిపాలిటీ పెళ్లూరు కాలనీ. సర్వే నెం. 68/1 లోయ 1.78 సెంట్లు , సర్వేనెం. 68/2 లో య 0.68 సెంట్లు ,సర్వేనెం 68/3 లో య 0.80సెంట్లు, సర్వేనెం.68/4 లో య 4.63 సెంట్లు , సర్వేనెం. 68/5 లో య1. 68 సెంట్లు, సర్వేనెం. 68/6 లో య 2.45 సెంట్లు, సర్వేనెం. 74/1 లో య 3.48 సెంట్లు ,సర్వేనెం74/2 లో య 3.44 సెంట్లు, సర్వేనెం. 75/1లో య 0.23 సెంట్లు , సర్వే నేం 75/2లో య 0.62 సెంట్లు,సర్వేనెం 75/3 లో 2.65 సెంట్లు, సర్వే నెం 75/4 లో య 1.86 సెంట్లు, సర్వే నెం.75/5లో య 1.48 సెంట్లు, మొత్తం భూమి విస్తీర్ణం య 25.78 సెంట్లు, యకరం విలువ రూ 3,00,000/- ల చొప్పున డిహెచ్ఆర్ విలువ రూ 77,64,000/- పై విస్తీర్ణముల లో గల భవనముల నిర్మాణములు వివరములు .

1)13000 చ.అ.ల విస్తీర్ణంలో గల ఇరిగేషన్ సర్కిల్ ఆఫీస్ బిల్లింగ్ విలువ రూ 20,00,000/-
2) 6000 చ.అ.లు విస్తీర్ణంలో గల ఎన్.ఎస్.సి డివిజనల్ ఆఫీస్ బిల్డింగ్ విలువ రూ. 90,000/-
3) 4000చ. అ. ల విస్తీర్ణంలో గల పిఎఓస్ ఆఫీస్ విలువ రూ 60,000/-
4) 9ఎఈ టైప్ క్వార్టర్స్ ఈచ్ క్వార్టర్1190చ.అ.లు 1190×9=10710చ.అలు విలువ రూ 15,00,000/-
టోటల్ విలువ రూ 1,14,14009/-

హద్దులు.

తూర్పు : జిల్లా ఇండస్ట్రియల్ ఆఫీస్ వారి స్థలం కొంతవరకు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి స్థలం కొంతవరకు మరియు పొగాకు గూడెములు.**దక్షిణం:** బైపాస్ రోడ్డు **పడమర:** నవోదయ విద్యాలయ కాంప్లెక్స్ స్థలం .**ఉత్తరం :** NSP క్యాంపు కాలనీ
మార్కెట్ విలువ రూ 113,29,95,600/-
డి.హెచ్.ఆర్ విలువ రూ. 2,49,06,283/-
అమీనా విలువ రూ. 1,14,14000/-
వేలం వాయిదా తేదీ : 25.04.2023
తదుపరి వాయిదా తేదీ : 2.05.2023

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ముదివర్తి రాఘవరావు AP442/1979
పెళ్లూరి వసుంధర AP2163/2010
అడ్వకేట్స్, సీతారాంపురం, ఒంగోలు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

OS. No: 2/2023

బండారుపల్లి ఉమామహేశ్వరి ... వాది
V/s
కోటా శ్రీదేవి వగైరా ....ప్రతివాదులు
To,
D1) కోట శ్రీదేవి W/o శ్రీనివాసరావు (లేటు)
D2) కోటా కనిత్కర్ సాయి S/o శ్రీనివాసరావు (లేటు)
D3) కోటా హేమంత సాయి చౌదరి S/o శ్రీనివాసరావు (లేటు)
All are r/o కొడవలి వారిపాలెం (Po)
కారంచేడు (M) బాపట్ల (Dt)

దావా సమను

పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం తేదీ 10/04/2023 తేదికి వాయిదా అయి ఉన్నది. సదరు తేదిన మీరు ఉదయం గం.10-30 ని.లకు మీరు స్వయంగా కాని, న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వచ్చును. లేని ఎడల మీ పరోక్షమందు దావాను విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది:- 10/04/2023
స్థలం:- పర్చూరు
తేది:- 06-04-23 ఇట్లు
మండవ వీరాంజనేయులు,బీ.కాం.బి.ఎల్
అడ్వకేట్ పర్చూరు
Cell No: 9491702198

రాజకీయ వ్యూహాలకు పార్టీల పదును

'జగనన్నే మా భవిష్యత్': వైసిపి ● ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతే ఆయుధం: టిడిపి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, రానున్న రోజుల్లో 'మా నమ్మకం నువ్వే జగన్', 'జగనన్నే మా భవిష్యత్' పేరుతో నియోజకవర్గాల వారీగా వైసిపి ఇన్‌ఛార్జులు, ఆ పార్టీ నేతలు గడప గడపకూ తిరగనున్నారు. ఇప్పటికే గ్రామాలు, వార్డుల వారీగా నియమించిన పార్టీ గృహ సారథులు, కన్వీనర్లు, వాలంటీర్ల చేయూతతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వైసిపి కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో ఈ నెల 7వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 2 వారాల పాటు తమ నియోజకవర్గంలోని కుటుంబాలను వైసిపి నేతలు కలవనున్నారు. అయితే రాష్ట్ర పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని తమ నియోజకవర్గాలలో గడప గడపకూ తీసుకెళ్లడం పార్టీ ఇన్‌ఛార్జులకు తలకు మించిన భారంగానూ, శిరోభారంగానూ భావిస్తున్నారు. టిడిపి తరపున ఎన్నికల బరిలో నిలువనున్న ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు రాష్ట్రప్రభుత్వంపై, అధికార వైసిపిపై ఉన్న ప్రజా వ్యతిరేకతే ప్రధాన ఆయుధంగా చేసుకుని ప్రజలను కలుస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వం, ఇప్పటి వైసిపి ప్రభుత్వ పాలనను బేరీజు వేస్తూ ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంతో ప్రజలకు చేరువ అవుతున్నారు. ఉమ్మడి ప్రకాశం పరిధిలో జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి విజయం సాధించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల్లో రాజకీయ వేడి కూడా మొదలయింది. ప్రధాన పార్టీలు వైసిపి, టిడిపి తరపున రానున్న ఎన్నికల బరిలో దిగనున్న నేతలు ఇప్పటి నుంచే ప్రజలను కలుస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.





నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో చేరిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని చీరాల, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో దేశం అభ్యర్థులు గెలుపొందారు. చీరాల నుంచి గెలిచిన కరణం బలరామకృష్ణమూర్తి ఆ తరువాత కాలంలో వైపిపికి మద్దతు తెలిపారు. బలరాం కుమారుడు కరణం వెంకటేష్ రానున్న ఎన్నికల్లో చీరాల నుంచి వైసిపి అభ్యర్థిగా ఖరారయ్యారు. చీరాల టిడిపి ఇన్‌చార్జిగా ఖరారు అయిన ఎంఎం కొండయ్య తనతో కలసి వస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తలతో విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతూ తనదైన శైలిలో ముందుకుపోతున్నారు. చీరాలలో ఉన్న ముఖ్యమైన నేతలు పార్టీల కన్నా తాము నమ్ముకున్న నేతలతోనే ఎన్నికల సమయంలో కూడా అంటిపెట్టుకుని ఉండే పరిస్థితులు స్థానికంగా ఉన్నాయి. చీరాల నియోజకవర్గంలో ఉన్న టిడిపి, వైసిపి క్యాడర్ కొంత కరణం వైపు, మరికొందరు అమంచి వైపు ఉన్నారు. తమకు పార్టీనే ముఖ్యం అనుకున్న టిడిపి ద్వితీయ శ్రేణి నేతలు కొండయ్య వైపు ఉన్నారు. కొత్తగా కొండయ్యను విభేదిస్తూ ఇటీవల కొందరు నేతలు పోటీ కార్యక్రమాలు కూడా చేపట్టారు. ఈ గ్రూపిజం ఎంతవరకు వెళుతుందో చూడాల్సిఉంది. ప్రస్తుతానికి వైసిపి తరపున కరణం వెంకటేష్, టిడిపి తరపున ఎంఎం కొండయ్యలు రానున్న ఎన్నికల్లో చీరాల నుంచి పోటీలో ఉంటారని భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జిగా ఉన్న చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఎన్నికల నాటికి చీరాల వచ్చి ఇక్కడి నుంచే పోటీ చేస్తారన్న బలమైన ప్రచారం ఉంది. త్రిముఖ పోటీ అయితే ఆమంచికి గెలుపు అవకాశాలు ఉంటాయన్నది ఆయన అనుచరుల వాదనగా ఉంది. పర్చూరు వెళ్లడం ఏ మాత్రం ఇష్టం లేని ఆమంచి పార్టీ అధినేత జగన్ మాటను కాదనలేక పర్చూరు వెళ్లారు. అయినా చీరాలలో ఉన్న తన క్యాడర్ జారిపోకుండా చూసుకుంటున్నారు. చీరాలలో ఉన్న తన ప్రత్యర్థులను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో ఆమంచి అనుచరులు వైసిపి అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేశారన్న ప్రచారం ఉంది. ఈ విషయం రాష్ట్ర పార్టీ నేతల దృష్టికి కూడా వెళ్లినట్లు తెలుస్తుంది. ఇలాంటి నేపథ్యంలో చీరాల నుంచి మరోసారి కరణం, ఆమంచిలు ఎన్నికల బరిలో నిలిచే అవకాశాలు మెండుగా ఉన్నట్లు భావిస్తున్నారు. వైసిపి అధినేత జగన్ మాట ప్రకారం అయితే ఆమంచి పర్చూరు నుంచే ఎన్నికల బరిలో దిగాల్సి ఉంది. ఎన్నికల నాటికి ఈ మాటలు ఎంతవరకు చలామణి అవుతాయో వేచి చూడాల్సి ఉంది. దీన్ని బట్టే చీరాల నుంచి ముఖాముఖి పోటీనా, త్రిముఖ పోటీ జరుగుతుందా అన్నది భవిష్యత్‌లో తెలుస్తుంది.

పర్చూరు నియోజకవర్గం నుంచి దేశం ఎమ్మెల్యేగా ఉన్న ఏలూరి సాంబశివరావు నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజకీయ, సేవా కార్యక్రమాలతో తనదైన శైలిలో ముందుకు వెళుతున్నారు. పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జిగా ఇటీవలి కాలం వరకు ఉన్న రావి రామనాథం బాబు ఆమంచితో కలసి పనిచేసే పరిస్థితి లేదు. ప్రస్తుతంలో పర్చూరులో ఆమంచితో కలిసి తిరుగుతున్న వారిలో అత్యధికులు రామనాథం బాబు వ్యతిరేకవర్గంగా ఉన్నవారే. రామనాథం బాబు గడప గడపకూ కార్యక్రమంలో రాష్టంలో మొదటి స్థానంలో నిలిచినా పార్టీ అధినేత ఆయన్ను పక్కన పెట్టారు. అద్దంకి నుంచి పార్టీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న బాచిన కృష్ణచైతన్య అక్కడ నుంచి ఎన్నికల బరిలో నిలువనున్నారు. రీజనల్ కో ఆర్డినేటర్లుగా ఉన్న బీద మస్తాన్‌రావు, భూమన కరుణాకరరెడ్డి.. కృష్ణచైతన్య పోటీ విషయమై స్పష్టత ఇచ్చారు. అయిన్పటికీ అద్దంకిలో కృష్ణ చైతన్యకు వ్యతిరేకంగా అసమ్మతి గళం కొంచెం గట్టిగానే వినిపిస్తోంది. ఇటీవల అద్దంకి అసమ్మతి నేతలు తాడేపల్లి వెళ్లి కృష్ణ చైతన్యకు వ్యతిరేకంగా తమ నిరసన తెలిపారు. అద్దంకి నుంచి మూడు పర్యాయాలు గెలిచిన దేశం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నియోజకవర్గంలో తనకున్న విస్తృత పరిచయాలను పెంచుకుంటూ ముందుకు పోతున్నారు. అధికార వైసిపి అభ్యర్థులకు స్థానిక పరిస్థితులు ఏమాత్రం అనుకూలంగా లేనట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష దేశం ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జుల పట్ల నియోజకవర్గాల అభివృద్ధి విషయమై ప్రజలు ఎలాంటి ఆశలు పెట్టుకోలేదు. కనున వారు స్వేచ్ఛగా ప్రజల్లో తిరగ్గలుగుతున్నారు.

అయితే వైసిపి ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల గురించి చెప్పుకోవడం తప్ప అభివృద్ధి పనుల విషయమై తమ క్యాడర్‌కు సమాధానం చెప్పుకునే పరిస్థితి లేదు. నియోజకవర్గాల్లో పలు పనులు చేపట్టి నష్టపోయింది, ఇబ్బందులు పడుతుంది వైసిపి నేతలు, కార్యకర్తలే. ఇలాంటి నేపథ్యంలో మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ పేరుతో నియోజకవర్గాల వారీగా జరుగనున్న గడప గడపకూ పర్యటనలు వైసిపి ఇన్‌ఛార్జులకు ఎంత మేరకు ఉపకరిస్తాయనేది వేచి చూడాల్సిందే.

సర్పంచిని నిర్బంధించిన ఘటనలో..
15 మందిపై కేసు నమోదు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

గ్రామ సర్పంచిని పంచాయతీ కార్యాలయంలో నిర్బంధించిన ఘటనలో 15 మందిపై కేసు నమోదు చేసినట్లు మార్టూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ థెరిసా ఫిరోజ్ శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని ద్రోణాదుల గ్రామ సర్పంచ్ వంకాయలపాటి భాగ్యారావుకు కొందరు గ్రామస్తులతో ఏర్పడిన వివాదంలో గురువారం రాత్రి సర్పంచిను పంచాయతీ కార్యాలయం నుంచి బయటకు రాకుండా కొందరు స్థానికులు నిర్బంధించడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన సంగతి తెలిసిందే.. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న బాపట్ల డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ ఫిరోజ్ పోలీస్ సిబ్బందితో ద్రోణాదుల చేరుకొని ఎటువంటి ఘర్షణ వాతావరణం నెలకొనకుండా పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ క్రమంలో సర్పంచ్ భాగ్యారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 15 మందిపై కేసు నమోదు చేశామని, ఇంకా మరికొంత మందిపై కేసు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

వరిగడ్డి వామి దగ్ధం

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండలంలోని వావిలేటిపాడు గ్రామం యస్‌సీ కాలనీ వద్ద ముక్కటి శ్రీనుకు చెందిన వరిగడ్డి వామి శుక్రవారం మధ్యాహ్నం 1.30కు నిప్పు అంటుకొని పూర్తిగా కాలిపోయింది. అక్కడ ఉన్నవారు టంగుటూరు అగ్నిమాపక కేంద్రానికి తెలుపగా వారు వచ్చి మంటలను ఆర్పివేశారు. వరిగడ్డి వామి కాలిపోవడంతో రూ.20 వేల మేర నష్టం వాటిల్లినట్లు శ్రీను తెలిపారు. టంగుటూరు అగ్నిమాపక ఎస్ఐ ఏ రమణారెడ్డి, సిబ్బంది చెన్నారెడ్డి, సుబ్రహ్మణ్యం, కిషోర్, సుబ్బారావు పాల్గొని మంటలను అదుపులోకి తెచ్చారు.



టిప్పర్‌లోంచి డ్రైవర్‌ను బయటకు లాగుతున్న పోలీసులు

చెట్టును ఢీకొన్న టిప్పర్

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక ఒంగోలు-కర్నూలురోడ్డుపై యర్రగుడిపాడు డొంక సమీపంలో టిప్పర్ చెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. అందిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం ఎస్‌ఎస్‌ఎంఎస్ పేరుగల టిప్పర్ చీమకుర్తి నుంచి ఒంగోలు వెళుతోంది. యర్రగుడిపాడు డొంక సమీపంలోకి వెళ్లేసరికి టిప్పర్‌ను వెనుక నుంచి ఆర్టీసీ బస్సు క్రాస్ చేయబోయింది. ఈ క్రమంలో ముందొస్తున్న లారీని తప్పించేందుకు టిప్పర్ పక్కకు వెళ్లాల్సి వచ్చింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కాళ్లు రెండూ స్టీరింగ్ కిందకు ఇరుక్కుపోయాయి. దీంతో డ్రైవర్ నరకయాతన అనుభవించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు రెండున్నర గంటల పాటు ఎక్స్‌కవేటర్ సహాయంతో శ్రమించి డ్రైవర్‌ను బయటకు తీశారు. అతడిని చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. డ్రైవర్ పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

ప్రైవేట్ వ్యాపారుల వైపు.. శనగ రైతుల చూపు

ప్రజాశక్తి-పంగులూరు

నిన్న మొన్నటి వరకు శనగల కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు పెడతారా అని ఎదురుచూసిన శనగ రైతులు, ఇప్పుడు ఆ మాట మరిచిపోయి, ప్రైవేట్ వ్యాపారుల కోసం ఎదురుచూస్తున్నారు. బయట మార్కెట్ ధరలు రోజు రోజుకూ పెరుగుతుండటంతో, ప్రైవేట్ వ్యాపారులకు శనగలను అమ్ముకునేందుకు రైతులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ ధర క్వింటా 5,335 రూపాయలు ఉండగా, ప్రైవేట్ ధర గత పది రోజుల క్రితం రూ.4,700 నుంచి రోజురోజుకూ పెరుగుతూ, ప్రస్తుతం రూ.5,200 వరకు చేరటంతో రైతులు ప్రైవేట్ వ్యాపారుల వైపు చూస్తున్నారు. ప్రస్తుతం జేజీ-11 రకం శనగలు క్వింటా రూ.5,200, కాక్-2 రకం శనగలు క్వింటా రూ.8,200 ధరలు పలుకుతున్నాయి. సుమారు 12 రోజుల క్రితం పంగులూరు మండలంలో పంగులూరు, చందలూరు గ్రామాల్లో శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అయితే కేంద్రాలను లాంఛనంగా ప్రారంభించడమే తప్ప, ఇంతవరకు కొనుగోళ్లు ప్రారంభించలేదు. పైగా రైతులు ఈ-క్రాప్ చేయించుకోవాలని, తరువాత వ్యవసాయ శాఖ



పంగులూరులో శనగలను ఎండలో ఆరబెట్టిన రైతులు

అధికారులు దగ్గర రిజిస్టర్ చేయించుకుని, అమ్ముకునే తేదీని ప్రకటించిన తరువాత సరుకు తీసుకురావాలని, తేమశాతం, మట్టి, మొదలైన పరీక్షల అనంతరం వాళ్ళు కొంటారు. పైగా కొనుగోలు కేంద్రం వరకు రైతులే తమ శనగలను తీసుకు రావాలి, వాటిని ఆరబెట్టుకోవాలి, వానకు, మంచుకు తడవ కుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. కూలీల చేత రైతు ఖర్చుతోనే జల్లెడ వేయించి, బస్తాలకు ఎక్కించి, లారీకి లోడ్ చేయాలి. ఈ ఖర్చులన్నీ రైతులే భరించాలి. సరుకును తరలించిన తర్వాత, తేడా వస్తే మరలా సరుకును తెచ్చుకు నేందుకు రవాణా ఖర్చులు కూడా రైతే భరించాల్సి వస్తుంది. ఇవి అన్ని భరించే కన్నా, ఏ ఇబ్బంది లేకుండా ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవటం మేలని రైతులు భావిస్తున్నారు. పైగా ప్రస్తుతం క్వింటా రూ.5,200 రూపాయల ధర పలకటం, మరి కొద్ది రోజుల్లో క్వింటా 6,000 రూపాయల వరకు ధర పలికే అవకాశం ఉందని ప్రచారం జరగటంతో, రైతులు ప్రైవేట్ వ్యాపారుల వైపే మొగ్గుచూపుతున్నారు. ఇందుకోసం కొద్ది రోజులపాటు తమ సరుకును కోల్డ్ స్టోరేజీలకు తరలించే ప్రయత్నాలు కూడా కొంతమంది రైతులు చేస్తున్నారు. పంగులూరు మండలంలో ఈ సంవత్సరం 4,700 ఎకరాల్లో శనగ పంటను రైతులు సాగు చేశారు. ఎకరాకు కనీసం 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. సుమారు 470 టన్నుల శనగలు ఈ మండలం నుంచి మార్కెట్‌కు వెళ్లే అవకాశం ఉంది. అందువలన రైతులు ప్రైవేట్ వ్యాపారులు ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తున్నారు. వ్యాపారులు కూడా ముందుగానే సరుకులు కొనేందుకు రైతుల వద్దకు వెళ్లి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనలు, ఆలస్యంగా కొనుగోలు చేయడం వలన, ఈ సంవత్సరం శనగలు ప్రైవేటు వ్యాపారుల పరం అయ్యేటట్టు కనిపిస్తోంది.



ర్యాలీ నిర్వహిస్తున్న కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది

మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ మంచి ఆహార అలవాట్లు కలిగి, ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించాలని కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ శ్రీ లతాబాయి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలతాబాయి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు, నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టి సాయిబాబా

పొత్తులపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

రాష్ట్రం నెలకొన్న పరిస్థితులను బట్టి ఆయా రాజకీయ పార్టీలు పొత్తులు పెట్టుకుంటాయని దానిని ప్రశ్నించే హక్కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి లేదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తునుగుంట్ల సాయిబాబా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ప్రజా సంక్షేమం కోరుకునే ఏ పార్టీ అయినా పొత్తులకు సిద్ధపడుతుందని, నేడు మూడు రాజధానులు పేరుతో రాజధాని లేని రాష్ట్రంగా చేశాడని, ఎలాంటి అభివృద్ధి లేని రాష్ట్రంలో ప్రజలు విసిగెత్తి మార్పుకోసం ఎదురు చుస్తున్నారని అన్నారు. దేశంలో ఎలాంటి పొత్తులు లేకుండా పోటీ చేయాలని బిజెపిని అనగలడా అని సాయిబాబు ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోసం ఎదురు చూస్తున్నారని, టిడిపికి పట్టం కట్టే సమయం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, అధిన బసవపున్నయ్య, డొక్కు శ్రీనివాసరావు, ఇంతియాజ్, గొట్టిముక్కల లెనిన్ తదితరులు ఉన్నారు.

నేడు గుంటిగంగమ్మ తిరునాళ్ల

ప్రజాశక్తి-దరిశి



గుంటిగంగ ఆలయం

తాళ్లూరు మండలం తూర్పు గంగవరం పంచాయతీలోని సోమవరప్పాడు సమీపాన ఉన్న గుంటిగంగ భవానీ అమ్మవారి తిరునాళ్ల నేడు వైభవంగా జరగనున్నది. గుడి చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు కార్యనిర్వాహణాధికారి ఆళ్ల భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా 7 వైసిపి, 2 టిడిపి, 2 జనసేన పార్టీలు మండలంలోని పలు గ్రామాల నుంచి విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. శివరామపురం నుంచి 2 వైసిపి, కొత్తపాలెం వైసిపి 1, మాధవరం వైసిపి 1, రమణాలవారిపాలెం వైసిపి 1, తూర్పు గంగవరం వైసిపి 1, నాగంబొట్లపాలెం వైసిపి 1, శివరామపురం టిడిపి 1, లక్కవరం టిడిపి 1, తూర్పుగంగవరం జనసేన 1, విఠలాపురం జనసేన 1 విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. దరిశి డిఎస్‌పి వి నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో సిఐ జె రామకోటయ్య పర్యవేక్షణలో తాళ్లూరు ఎస్ఐ ప్రేమ్‌కుమార్, దరిశి ఎస్ఐ రామకృష్ణలతో పాటు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్‌టిసి వారు భక్తుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి-అద్దంకి

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు పి తిరుపతిరెడ్డి, గంగాధర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ ఆవరణలో ఫెడరేషన్ నాయకులు బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు పి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విడతల వారీగా అద్దె బస్సులను రద్దు చేసి ఆర్టీసీ బస్సులను వెంటనే పెంచాలని ఆయన అన్నారు. కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అద్దె బస్సులను పూర్తిగా తగ్గించాలని, కొత్త ఆర్టీసీ బస్సులను వెంటనే కొనుగోలు చేయాలని, స్థలాలను అన్యాక్రాంతం కాకుండా బస్టాండ్లు ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని అన్నారు. ఆర్టీసీకే విద్యుత్ బస్సులను ఇవ్వాలని, డీజిల్ ధరలను తగ్గించాలని, టోల్‌గేట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2017 అరియర్స్ ఎస్ఆర్‌బిఎస్, ఎస్‌బిటి డబ్బులు ఇవ్వాలని, నైట్ అవుట్, ఇతర అలవెన్సులతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు సంవత్సరాల ఎన్‌క్యాష్‌మెంట్ ఇవ్వాలని, వైద్య సేవలు పాత పద్ధతిలో కొనసాగాలని, పెండింగ్ డిఏలు, అరియర్స్ వెంటనే చెల్లించాలని కోరారు. అన్ని కేటగిరిలోని ఖాళీలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్మికులు డిఎవి సుబ్బారావు, మహిళా కండక్టర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు మండల వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు గిద్దలూరు జర్నలిస్టులు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ తాము గత పది సంవత్సరాల నుంచి జర్నలిస్టులుగా వృత్తి నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అయితే తమకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు రాలేదని పేర్కొన్నారు. కావున తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబును కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు సంబంధిత అధికారులతో మాట్లాడి ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి-గిద్దలూరు: మండలంలోని తంబళ్లపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ రామాంజనేయులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గతంలో 2 కిలోమీటర్ల దూరంలో వున్నా బోరు ద్వారా గ్రామంలోని ట్యాంకులకు అనుసంధానం చేసి నీటి సరఫరా జరిగేదని, దీనివలన కొన్నిసార్లు నీటి సమస్య తలెత్తేదని అన్నారు. ఇప్పుడు ఆ సమస్య లేకుండా గ్రామంలో ఒక బోరు, జగనన్న కాలనీకి ఒక బోరు వేయించానని అన్నారు. దీని వలన గ్రామంలోని 350 గృహాలకు శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం జరిగిందన్నారు. గ్రామానికి బోర్లు మంజూరు చేయించి నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ రామాంజనేయులకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేశారు.



బోరు వేయిస్తున్న సర్పంచ్ రామాంజనేయులు

వైభవంగా ఉప్పుటూరు తిరునాళ్ల

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలం ఉప్పుటూరులోని వెంకటేశ్వర, చెన్నకేశవస్వామి వార్ల తిరునాళ్ల అత్యంత వైభవంగా జరిగింది. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఇఒ టివి శివనాగదాసు, ఆలయ చైర్మన్ బెండపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అందరినీ అలరించింది. తిరునాళ్లను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలురాధా బలప్రదర్శన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన విజేత కొత్తపట్నం మండలం మడనూరుకు చెందిన బత్తుల వంశీకృష్ణారెడ్డికి రూ.25,116, ద్వితీయ బహుమతి చిలకలూరిపేట మండలం కొండ్రుపాడు గ్రామానికి చెందిన యజమానికి రూ.20 వేలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు మువ్వా అంజయ్య, టి వెంకయ్య, కె రాఘవయ్య, కోడూరి శేషబ్రహ్మాచారి, షంషుద్దీన్, హుసేన్, కె సురేష్, ఏవి కృష్ణ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. పర్చూరు వైసీపీ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ తిరునాళ్లను సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఇఒ శివనాగదాసు ఆమంచిని సత్కరించారు. ఆమంచి వెంట ఉప్పుటూరు గ్రామ సర్పంచ్ తిరుమలేశ్వరరావు, వెంకట్రావు, కాలేషా, తోకల కృష్ణమోహన్, గాదె సురేష్, కోడూరి శివనాగరాజు, అనీల్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

వైభవంగా శ్రీ రఘునాయక స్వామి కల్యాణం

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం చదలవాడలోని శ్రీరఘునాయక స్వామి 238వ వార్షికోత్సవ కల్యాణం శుక్రవారం వైభోపేతంగా నిర్వభహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్‌బాబు, ఎంపిపి నలమలపు అంజమ్మ కష్ణారెడ్డి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు పెనుబోతు రంగారావు ఆధ్వర్యంలో వేద పండితులు పట్టువస్త్రాలను స్వామివారికి అలంకరించారు. గరుడపక్ష్మి ఉదయం 11 గంటలకు, 11.50 నిమిషాలకు రెండుసార్లు కల్యాణ మండపం చుట్టూ ప్రదక్షణలు చేసిన తర్వాత స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామోత్సం నిర్వహించారు. జిల్లా జడ్జి కమలకుమారి, బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సూరగాని లక్ష్మి నరసింహరావు దంపతులు స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మారెళ్ళ బంగారుబాబు, పోలవరపు శ్రీమన్నారాయణ ,ఉప్పుగుండూరి శ్రీనివాస ప్రసాదు, పెంట్యాల శ్రీను, కొంజేటి సురేష్ ,మాదాసు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



పట్టువస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధాకర్‌బాబు

పోటెత్తిన జనం

శ్రీరఘునాయక స్వామి కల్యాణమహోత్సవాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పోటెత్తారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా స్వామి కల్యాణమహోత్సవంలో పాల్గొన్నారు.

వైభవం రథోత్సవం

శ్రీరఘునాయకుని కల్యాణ మహోత్సవం అనంతరం సాయంత్రం సమయంలో రథోత్సవం వైభవంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా మద్దిరాలపాడుకు చెందిన తూమాటి రాంబొట్లు దంపతులు స్వామివారికీ పట్టువస్త్రాలు సమర్పించి తమల పాకులతో పూజలు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి రథోత్సవాన్ని తిలకించారు. స్వామి కల్యాణమహోత్సవం, రథోత్సవం సందర్భంగా సిఐ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఎస్‌ఐ వై. హరిబాబు, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఆర్యవైశ్య, బలిజ అన్నదాన సత్రాలు, వివిధ సేవా సంస్థల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. వైద్య.,ఆర్యోగ శాఖ ఆధ్వరంలో వైద్యశిబిరం నిర్వహించారు.



రైలు పట్టాలపై రాకపోకలు సాగిస్తున్న లారీ

రైలు పట్టాలపై లారీలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

సహజంగా లారీలు రోడ్డు మీద తిరుగుతుంటాయి. రోడ్డు ఎలా ఉన్నా రాకపోకలు సాగిస్తుంటాయి. ఇప్పుడు లారీలు రైలు పట్టాలపై తిరుగుతున్నాయి. ఈ విషయాన్ని అంటే ఆసక్తికరంగా చూడాల్సిందే. విజయవాడ, గూడూరు మధ్య మూడో రైల్వే లైన్ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ పాటికే రైల్వే అధికారులు బ్రిడ్జిల వద్ద పనులను పరిశీలించారు. నూతన పట్టాలపై ట్రయల్ రన్ వేశారు. టాక్ పనులు వేగంగా చేయాలన్న అధికారులకు సూచించారు. దీంతో పనులు వేగం పుంజుకున్నాయి. స్థలం సమస్యలో ఉంటే ఇప్పటికే అధికారులు ఉన్నత అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను సైతం సర్దుబాటు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పనులు వేగవంతం చేసేందుకు పూర్తిస్థాయిలో యంత్రాలను రంగంలోకి తెచ్చారు. రోడ్డుపై తిరిగే లారీలను తీసుకొచ్చి టైర్లు తీసి రైలు పట్టాలపై తిరిగేందుకు అనుగుణంగా తగిన ఏర్పాటు చేశారు. వాటి ద్వారా సామగ్రి తరలిస్తున్నారు. రైలు పట్టాలపై లారీలు తిరగటాన్ని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు విచిత్రంగా చూస్తున్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్క్‌ఫెడ్ ఎమ్‌డి

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- మద్దిపాడు

మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి సొసైటీ ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ సహకారంతో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ ఎమ్‌డి కె. హరికృష్ణ, ఎఒ కె. రమేష్‌బాబు, సొసైటీ అధ్యక్షుడు జి. అయ్యన్న శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ ఎమ్‌డి హరికృష్ణ మాట్లాడుతూ జెజి రకం శనగలను క్వింటా రూ.5,355 రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని రైతులు తాము పండించిన శనగలను కొనుగోలు కేంద్రం ద్వారా విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలంజానేయరెడ్డి, బ్రహ్మారెడ్డి, ఎఇఒ శేషయ్య, సిఇఒ మధు, రైతులు పాల్గొన్నారు

అంగరంగ వైభవంగా ..

రంగనాయక స్వామి కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

రాచర్ల మండలం జెల్లివారిపుల్లల చెరువు గ్రామ సమీపంలో దట్టమైన అటవీ ప్రాంతంలో వెలిసియున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు కుటుంబ సమేతం పాల్గొన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంరతం రంగనాయకస్వామి, ఆదిలక్ష్మమ్మ స్వామివార్ల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంబాబు మాట్లాడుతూ తిరుపతి తిరుమల దేవస్థానం నుంచి రూ.2 కోట్ల రూపాయలు, దేవాదాయ ధర్మా దాయ శాఖ నుంచి రూ.2 కోట్లు, భక్తుల విరాళాల ద్వారా రూ.2కోట్లు కలిపి మొత్తం రూ.6 కోట్లతో రంగనాయక స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహారావు, ఎపి రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, ఆలయ చైర్మన్ కన్నసాని చిన్న ఓబులేసు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఇఒ ఈదుల చెన్నకేశవరెడ్డి, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.



పట్టు వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రాంబాబు దంపతులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలులోని ఎస్‌బిఎన్‌ఆర్‌ఎం పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించారు. అమరావతి జాతీయ ఒలంపి యాడ్ పోటీలలో తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 100 విద్యాసంస్థలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో కొమరోలుకు చెందిన ఎస్‌బిఎన్‌ఆర్‌ఎం పాఠశాల విద్యార్థులు సత్తా చాటి బహుమతులు సాధించారు. 8వ తరగతి విద్యార్థిని కె.శరణ్య రాష్ట్ర స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రూ.1,000 నగదు బహుమతి, షీల్డ్, సర్టిఫికెట్ అందుకుంది. 3వ తరగతి విద్యార్థి బిఎస్‌వి.రేనిత్ రెడ్డి రాష్ట్ర స్థాయి హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి షీల్డ్, సర్టిఫికెట్ అందుకుంది. 9వ తరగతి విద్యార్థిని ఎస్‌కె.షాబీరా బాను రాష్ట్ర స్థాయి డ్రాయింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి షీల్డ్, సర్టిఫికెట్ అందుకుంది. బహుమతులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బందుగుల నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయులు బందుగుల సుబ్బారెడ్డి, రేవతి, ఉపాధ్యాయులు అభినందించారు.



రహదారిపై ఏర్పడిన గుంత

రహదారిపై గుంత..

ప్రజాశక్తి- సంతనూతలపాడు రూరల్

మండల పరిధిలోని గంగవరం నుంచి ఎనికపాడు వెళ్లే ప్రధాన రహదారిలో గుమ్మళంపాడు ఆంజనేయస్వామి ఆర్చి దగ్గర పెద్ద గుంత ఏర్పడింది. ఇటీవల గుమ్మళంపాడు తిరునాళ్ల సందర్భంగా ఈ రహదారిపై వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించాయి. దీంతో గుంత పెద్దదిగా తయారైంది. దీంతో ఎప్పుడు ప్రమాదానికి గురికావాల్సి వస్తుందోనని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. ఎదురెదురుగా వాహనాలు వస్తే ప్రమాదానికి గురికావాల్సి వస్తుందని ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా రాత్రి సమయంలో గుంత కానరాక ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి గుంతకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాన్ని . అరికట్టాలని వారు కోరుతున్నారు.

'నల్లూరి' ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం చదలవాడలోని శ్రీరఘు నాయక స్వామివారి కళ్యాణోత్సవ తిరునాళ్ల సందర్భంగా ఒంగోలులోని నల్లూరి నర్సింగ్ హోం వైద్యులు శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రకాశం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం, నాగులుప్పలపాడు మండల కమిటీ, ఒంగోలు మండల మహిళా కమిటీ వారి ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ 160 మంది వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితం మందులు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. స్వామి వారి కల్యాణోత్సవ సమయంలో అగ్రహారం గ్రామానికి చెందిన వరలక్ష్మి అనే భక్తురాలు స్పృహతప్పి పడిపోవడంతో ఆర్ఎంపి వైద్యులుపమిడి శ్రీనివాసరావు, పాండురంగారావు, హనుమంతరావు, శ్రీనివాస్, ఆంతోని రాణి, శాంతి, లీలారాణి, నాగమణి, నాగులుప్పలపాడు పోలీస్ సిబ్బంది స్పందించి వెంటనే వైద్య శిబిరానికి తీసుకొచ్చారు. వైద్యశిబిరం నిర్వహిస్తున్న డాక్టర్ కార్తీక్ వరలక్ష్మిని పరీక్షించి, హార్ట్ స్ట్రోక్ వచ్చిందని, గ్రహించి వెంటనే నల్లూరి నర్సింగ్ హోమ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బట్టు బాలాజీ, శ్రీనివాస్, నల్లూరి నర్సింగ్ హోమ్ మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



పేషెంట్లను పరిశీలిస్తున్న డాక్టర్ కార్తీక్

శ్రీలక్ష్మీ చెన్నకేశవుని కల్యాణం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ, ప్రధాన అర్చకులు కారంపూడి వెంకటాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దాతలుగా యర్రగొండపాలెంకు చెందిన గోపాలుని వెంకట చెన్నకేశవరావు పీటలపై కూర్చున్నారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో విచ్చేసి స్వామి కల్యాణాన్ని తిలకించారు.

ఆర్థిక సంక్లిష్టత తీవ్రం

(మొదటిపేజీ తరువాయి)

వీటిపై చర్చ సాగినా నిధుల్లేక నిలిపేశారు. వీటిపై మండలాల్లో కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. మరోవైపు వేసవి కూడా వచ్చేసింది. మళ్లీ నీటి సరఫరా చేయాల్సి ఉంది. ఇప్పటికే గ్రామాల్లో నీటి ఎద్దడి మొదలైంది. పొదిలి నుంచి ఎగువ ప్రాంతానికి ట్యాంకర్లతోనే నీటిని అందించాలి. గతేడాది రోజుకు 1400 ట్రిప్పులకుపైగా నీటిని తోలారు. ఈ ఏడాది బిల్లులు ఇవ్వకుండా నీటిని అందించే పరిస్థితి కనిపించడం లేదు. రోడ్లు భవనాల శాఖలోనూ ఇదే పరిస్థితి. ఇక్కడా వంద కోట్లకుపైగానే బిల్లులు పెండింగులో ఉన్నట్లు సమాచారం. కొత్తగా ఎక్కడా రోడ్లు వేయడం లేదు. నిర్వహణకే నిధుల్లేవు. గుంటలు పూడ్చే పరిస్థితి లేదు. టోల్ ఫీజులు వసూలు చేసే రోడ్లు తప్ప గ్రామాలకు వెళ్ళే రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. కొత్తగా టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రావడం లేదు. ఇరిగేషన్‌శాఖలోనూ ఇదే పరిస్థితి. కాలువలు, చెరువుల మరమ్మతులకు ముందుకు రావడం లేదు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో ఏ పనులూ జరగడం లేదు. రైతులకు పంటనష్టాల పరిహారం కూడా రాలేదు. కేవలం రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల రీత్యానే వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ప్యాకేజీలకు నిధులు కేటాయించలేదు. వెలుగొండ ప్రారంభించాలంటే కనీసం ఇప్పుడు రూ.2 వేల కోట్లు ఇవ్వాలి. ఈ నిధులు ఇవ్వకుండా ప్రారంభం కూడా ప్రశ్నార్థకమే అవుతోంది. ఇటీవల పెట్టిన బడ్జెట్‌లోనూ కేటాయింపులు కనిపించలేదు. వెలుగొండకు రూ.101 కోట్లు అతి తక్కువ కేటాయింపులు చూపారు. దీని చరిత్రలోనే అతితక్కువ కేటాయింపుగా ఉంది. ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు లేవంటున్నారు. వ్యక్తిగత రుణాలు కూడా ఇవ్వడం లేదని చెబుతున్నారు. పింఛన్లు, గ్రాట్యుటీలు, పదవీవిరమణ అయ్యాక వచ్చే ప్రయోజనాలు ఏవీ రావడం లేదని వాపోతున్నారు. అన్నిటికీ ఆర్థిక కష్టాలే. ఇవి రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గట్టెక్కే మార్గం మాత్రం కనిపించడం లేదు. అదే సమయంలో జనం నుంచి అన్ని రూపాల్లో వసూళ్లు మాత్రం ఆగడం లేదు. అన్ని రకాల ఛార్జీలు, ఫీజులు, పన్నులు పెరిగాయి.

ఆస్తి కోసమే చెల్లెలి హత్య

(మొదటిపేజీ తరువాయి)

చెందిన కిరాయి ముఠాతో రూ.10 లక్షల సుపారీ ఇచ్చి హత్య చేసేందుకు మూడు నెలల క్రితం పథకం రచించాడు. దీంతో విజయవాడకు చెందిన కిరాయి హంతక ముఠా నాయకుడు మోహమ్మద్ కరిముల్లా బేగ్‌కు రూ.1.10 లక్షల అడ్వాన్స్ ఇచ్చారు. కరిముల్లా బేగ్ సుశీల ఇంటి పైఅంతస్తు అద్దెకు తీసుకొని ఇద్దరు వ్యక్తులను అందులో ఉంచి.. హత్య చేసేందుకు ప్రయత్నించారు. ఇది వీలుకాలేదు. దీంతో నేరుగా కరిముల్లా, చిన్నచిన్న దొంగతనాలు చేసుకునే బాలుడిని వెంట తీసుకొని ఈ నెల నాలుగున కారులో కనిగిరికి వచ్చాడు. మధ్య దారిలో దర్శిలో రెండు చాకులు, సుత్తి కొనుగోలు చేశాడు. మధ్యాహ్నం సమయంలో వారు వచ్చిన కారును ఇంటికి సమీపంలో ఉంచి సుశీల వద్దకు వెళ్లి.. బాలుడితో కలిసి ఇల్లు అద్దెకు కావాలని అడిగాడు. ఆమె ఇల్లు చూపించేందుకు ఖాళీగా ఉన్న ఇంటిలోకి వెళ్లగా కరిముల్లా.. ఆమెను కత్తితో గొంతు కోసి.. సుత్తితో తలపై మోది హత్య చేశాడు. ఈ హత్య విషయాన్ని లలిత, శ్రీనివాసరావుకు తెలియజేసి.. అదే కారులో పరారయ్యారు. కరిముల్లాబేగ్, బాలుడితో పాటు హత్య చేయించిన కొలిపర్తి శ్రీనివాసులు, ఒత్తుల లలితకుమారిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో అత్యంత ప్రతిభ కనబరిచి త్వరితగతిన ముద్దాయిలను పట్టుకున్న దర్శి డిఎస్‌పి వి.నారాయణస్వామిరెడ్డి, సిఐ ఎ.శివరామక్రిష్ణారెడ్డి, ఎస్‌ఐ డి.ప్రసాద్, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. సమావేశంలో ట్రైనీ ఐపిఎస్ అంకిత సురాన పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - చీమకుర్తి

మండల పరిధిలోని బుధవాడ, మర్రి చెట్ల పాలెం ప్రాంతాల్లోని ఇండస్ట్రియల్ ఏరియాలో విద్యుత్ లైన్‌కు మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఎఇ శ్రీనివాసరావు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం : బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. చీమకుర్తిలో మా నమ్మకం జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండూ జగన్‌తోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందరికీ అందు తున్నాయా? లేదా ?అని అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎస్‌పి కాలనీ, నవాబుపేట ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల గురించి వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి జ్యేష్ట శ్రీను, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు,వైస్ చైర్మన్ మాణిక్యం, వైసిపి పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, యూత్ అధ్యక్షుడు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, వైసిపి మండల నాయకులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, గోగినేని వెంకటేశ్వర్లు, భీమన వెంకటరావు, మంచా హరికృష్ణ, కౌన్సిలర్లు ఎ.రామబ్రహ్మం, జి.చంద్ర, పాలడుగు సుబ్బారావు, కొండారెడ్డి, బక్కిరెడ్డి పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండల పరిధిలోని ఉప్పుగుండూరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంటింటికీ జగనన్న స్టిక్కర్లు



ఇంటింటి ప్రచారంలో జడ్‌పి చైర్‌పర్సన్ వెంకాయమ్మ



మార్కాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి



శింగరాయకొండలో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

అంటించారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దేవరకొండ జయమ్మ, వైసిపి గ్రామ అధ్యక్షుడు మాదాసు రాంబాబు, సొసైటీ చైర్ పర్సన్ ఉప్పుగుండూరి శ్రీనివాసప్రసాదు, ఎంపిటి అనురాధ, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు చెన్నకేశవులు, విజయకుమార్ గ్రామ ఉప సర్పంచి పెంట్యాల శ్రీను పాల్గొన్నారు. నాగులుప్పలపపాడులో ఎఎంసి చైర్మన్ మారెళ్ల బంగారుబాబు ఆధ్వర్యంలో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికీ కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు. **శింగరాయకొండ :** ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. శింగరాయకొండ మండలం పాకల గ్రామ పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అశోక్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించే ధైర్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి , కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, ప్రచార కార్యదర్శి చింతపల్లి హరిబాబు, సర్పంచి బల్లెల ప్రభాకర్ రెడ్డి, ఎంపిటిసి గొల్లమూడి అశోక్ రెడ్డి, శ్రీనివాసరావు ,అంకయ్య ,కేశవరపు కష్ణారెడ్డి , సచివాలయాల మండల కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, దామతోటి శ్రీనివాసరావు, యర్రమల సుబ్బారావు, గొల్ల పోతు గోవర్ధన్, వాయిల తాతయ్య పాల్గొన్నారు. **మార్కాపురం :** రాష్ట్రంలో పారదర్శకంగా సాగుతోందని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి తెలిపారు. జగనన్నే భవిష్యత్, 'మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంపై శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూటికి 90 శాతం కుటుంబాలను ఏదొక పథకంతో ఆదుకుంటున్నట్లు తెలిపారు. వివక్ష లేకుండా... సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కు దక్కిందన్నారు. మా నమ్మకం నువ్వేజగన్ అనే కార్యక్రమం 14 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలిబేగ్, వైసిపి తర్లుపాడు మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, వైసిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు తడికమళ్ల బాలసుబ్బారావు, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కెవి.రమణారెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నలబోతుల కొండయ్య, మార్కాపురం జడ్‌పిటిసి నారు బాపన్‌రెడ్డి, వైసిపి నాయకులు బండి కృష్ణారెడ్డి, సవ్వాని వెంకటేశ్వర్లు, పిఎల్‌పి.యాదవ్ పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో సమీక్ష

ప్రజాశక్తి - జరుగుమల్లి

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నెల్లూరులో జోనల్– 4 సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జరుగుమల్లి మండల టిడిపి నాయకులు హాజరయ్యారు. సమావేశానికి హాజరైన వారిలో టిడిపి మండల కన్వీనరు పోకూరి రవీంద్రబాబు, మండల ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎనిమిరెడ్డి రమేష్‌రెడ్డి, తెలుగు రైతు ఉపాధ్యక్షుడు పెదబాబు, నాయకులు వట్టిగుంట శివాజి, కొమ్మాలపాటి కృష్ణ, గొర్రెపాటి మాధవ, కొమ్మాలపాటి ప్రవీణ్, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు

మంత్రి సురేష్ ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గుడ్ ఫ్రైడే సందర్భంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పలు చర్చిలను శుక్రవారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపిలు దొంతా కిరణ్ గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జడ్‌పి ఆప్షన్ మెంబర్ సయ్యద్ షాబీర్ బాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు విజయకుమార్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచులు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాములు నాయక్, క్రీడా వికాస కేంద్రం అభివృద్ధి కమిటి అధ్యక్షుడు నర్రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** గుడ్ ఫ్రైడే సందర్భంగా పెద్ద దోర్నాల్లోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ కపాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జీసస్ హీలింగ్ టెంపుల్‌లో జీసస్ హీలింగ్ టెంపుల్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ బ్రదర్ ఏసన్న ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘకాపరి బిఎన్. అగస్టీన్, దర్శి మండల ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కాటి చెన్నయ్య, ఆర్‌డిటి గ్రూప్ ఆర్గనైజర్ సుక్కా శ్రీనివాస్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



ప్రార్థనలో పాల్గొన్న మంత్రి ఆదిమూలపు సురేష్

నేడు ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి శనివారం పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 8 గంటలకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 11 గంటలకు తాళ్ళురు మండలం గంగవరం గ్రామంలోని శ్రీ గుంటి గంగమ్మ తిరునాళ్లలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటి గంటకు తన కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5.30 గంటలకు ఒంగోలు రైల్వే స్టేషన్‌లో వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు స్వాగత కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. రాత్రి 7 గంటలకు ఒంగోలులో కేశవస్వామిపేటలో శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే పూజ కార్యక్రమానికి హాజరవుతారు. 7.30 గంటలకు ఒంగోలులో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జగ్జీవన్ రామ్ , జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జయంతోత్సవాల సందర్భంగా నిర్వహించే నాటికల పోటీల కార్యక్రమానికి హాజరవుతారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి- కంభంరూరల్

అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వి. నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన అన్నెం సుదర్శన్ రెడ్డి అక్రమంగా మద్యం తరలిస్తుండగా పోలీసులు అతని అదుపులోకి 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా వ్యాప్తంగా 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని వైఎస్ఆర్‌సీపీ నేతలు ఘనంగా ప్రారంభించారు. వైసీపీ ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యేలు, గృహ సారథులు, కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించే కార్యక్రమం చేపట్టారు. జిల్లా అంతటా ఈ నెల 20 వరకు 'మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమం జరుగనుంది. ఇందులో భాగంగా గత టిడిపి ప్రభుత్వానికి ప్రస్తుత వైసిపి ప్రభుత్వ పాలనకు గల తేడా ఏమిటో ప్రజలకు తెలియజేసే కార్యక్రమంలో వైసిపి నేతలు, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

రేపల్లె: సీఎం జగన్ నేతృత్వంలోని వైఎస్ఆర్‌సీపీ 'జగనన్నే మా భవిష్యత్తు' అనే పేరుతో అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రచార కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు రేపల్లె నియోజకవర్గంలో ప్రారంభించారు. 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యాచరణ వివరిస్తూ రేపల్లె పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు మాట్లాడారు. 7 లక్షల మంది పార్టీ సైనికులు 14 రోజుల్లో ఏప్రిల్ 7 నుంచి 20 వరకు రాష్ట్రంలోని 1.6 (కోటి అరవై లక్షల) కోట్ల కుటుంబాలను.. 5 కోట్ల మంది ప్రజలను కలిసి 'మెగా సర్వే' చేయనున్నారని మోపిదేవి చెప్పారు. అంతరం 13వ వార్డులో ప్రత్యేకంగా 'పీపుల్స్ సర్వే' నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందారో అడిగి తెలుసుకున్నారు. ప్రజలను వారి భవిష్యత్తు కోసం సీఎం జగన్‌ను విశ్వసిస్తున్నారా అని అడిగారు. ఆయన సందేశాన్ని చివరి మైలు వరకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశం అని మోపిదేవి వివరించారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు మున్సిపల్ చైర్మన్ కట్టామంగా, పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అద్దంకి: మన భవిష్యత్‌కు, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే పనులు చేస్తున్న మన జగనన్నను నిండు మనస్సుతో ఆశీర్వదించి ఆదరించి గతం కంటే ఎక్కువ స్థానాల్లో గెలిపించి జగన్‌ను మరలా ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్సీ పోతుల సునీత ప్రజలను కోరారు. వైసిపి ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం నిర్వహించే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత రాష్ట్ర శాప్ నెట్ వర్క్ చైర్మన్ నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బి కృష్ణ చైతన్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్అండ్‌బి బంగ్లాలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో 175కు 175 సీట్లు గెలిచి మరలా జగన్ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. కృష్ణ చైతన్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చే విధంగా పని చేశామని అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్' స్టిక్కర్‌ను ఇంటింటికి అంటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ 5వ వార్డు కౌన్సిలర్ దేసు పద్మేష్, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, కో ఆప్షన్ సభ్యులు, జెసిఎస్ ఇన్‌ఛార్జులు, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





రేపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు ప్రచారంలో మోపిదేవి, అద్దంకిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత, కృష్ణ చైతన్య

దరిశి: రాష్ట్రానికి మళ్లీ జగనే ముఖ్యమంత్రి అవుతారని స్థానిక ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం స్థానిక బాలాజీ వెంచర్‌లో జగనన్ననే మా భవిష్యత్ ఆనే కార్యక్రమాన్ని లాంఛనంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దరిశి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కీసరి రాంభూపాల్‌రెడ్డి ప్రారంభ కార్యక్రమంలో బ్రోచర్లు ఇచ్చి ప్రారంభించారు. అంతకముందు ఎమ్మెల్యే తమ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసిపి జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరిశి నియోజకవర్గంలో కూడా ప్రతి సచివాలయం పరిధిలో పథకాలు గురించి గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు గడప గడపకూ వెళ్లి ప్రచారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు దేవాంగ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ డి సురేంద్ర, ఎఎంసి చైర్మన్ వైవి సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, నాయకులు సుంకర బ్రహ్మానందరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బి చంద్రశేఖర్, జయంతి, కోటిరెడ్డి, అచ్చయ్య, కౌన్సిలర్లు విసిరెడ్డి, మోహన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీరాల: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో భాగంగా చీరాల నియోజక వర్గంలో ఉన్న సచివాలయాల వారీగా ప్రతి గృహాన్నీ సందర్శిస్తామని చీరాల వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ఐఎంఎ హాల్లో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు ప్రారంభ కార్యక్రమంలో వెంకటేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాను, వైసిపి నేతలు, గృహ సారథులు, కన్వీనర్లు గడప గడపకూ వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారికి అందుతున్న సంక్షేమ పథకాల గురించి నేరుగా అడిగి తెలుసుకుంటారని సర్వే నిర్వహించి, యజమాని అనుమతితో ఇంటి గోడలపై స్టికర్‌ను అంటిస్తారన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎల్‌బిఎస్ నగర్‌లో ఇంటింటికీ తిరిగారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగెల జైసన్‌బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, కౌన్సిలర్లు, చీరాల, వేటపాలెం మండలాల వైసిపి నేతలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు (వేమూరు): వేమూరు, అమృతలూరు మండలాల్లో శుక్రవారం జగనన్న నువ్వే మా భవిష్యత్ కరపత్రాలను వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు కిరణ్‌నాగ్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, ప్రతి ఇంటికి ఏదో రూపంలో ప్రజలకు లబ్ధి చేకూరిందని అన్నారు. అలాగే భట్టిప్రోలు మండలం సురేపల్లి గ్రామంలో నాయకులు గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు, మోర్ల సత్యనారాయణ తదితరులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

పర్చూరు: సమస్య ఏదైనా అందరికీ అందుబాటులో ఉంటానని పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం పర్చూరు అద్దంకి నాంచారమ్మ కల్యాణ మండపంలో జరిగింది. కార్యకర్తలకు ఎలాంటి సమస్య ఉన్నా సంబధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందలేదో వివరాలు సేకరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి అవగాహన కల్పించాలన్నారు. . సమావేశానికి మండల కన్వీనర్ కఠారి అప్పారావు అధ్యక్షత వహించారు. అనంతరం 16వ వార్డులో ఆమంచి కృష్ణమోహన్ ఇంటింటికీ తిరిగి స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో ఎంపిపి మేకా ఆనందకుమారి, కారంచేడు ఎంపిపి నీరుకట్టు వాసుబాబు, మల్లా శ్రీనివాసరావు, పఠాన్ కాలేషావలి, పఠాన్ బుడే, ముప్పాళ్ల రాఘవయ్య, కోట హరిప్రసాద్, తోకల కృష్ణమోహన్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: చంద్రబాబు నాయుడును, తెలుగుదేశం పార్టీని 23 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి మారలేదని కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. హనుమంతునిపాడు మండలం లింగంగుంట్ల గ్రామ సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకూ వెళ్లి స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, యక్కంటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, భవనం కృష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, మద్ది తిరుపతయ్య, వైస్ ఎంపీపీ కొదమల బెంజిమెన్, మధుసూదన్‌రెడ్డి, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

పిసిపల్లి: భట్టుపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కనిగిరి ఎమ్మెల్యే బొర్రా మధుసూదన్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని కూడా అక్కడి నుంచే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జఫన్యా, సచివాలయ కన్వీనర్ శీలం సుదర్శనం, ఓకె రెడ్డి, చెరుకూరి సతీష్, మేకల మాల్యాద్రి, పులి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దరిశి ఎమ్మెల్యే మద్దిశెట్టి, వేమూరు మండలంలో కరపత్రాలు అందజేస్తున్న మెరుగు కిరణ్ నాగ్, పర్చూరులో వివరాలు సేకరిస్తున్న ఆమంచి

పావులూరులో నేత్రదానం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండలం పావులూరులో 495 నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన పులఖండం సుబ్బరావమ్మ మృతిచెందగా కుటుంబ సభ్యులు, రోటరీ అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహన్‌రావు, జెట్టి వెంకటేశ్వర్లుకు సమాచారం అందించి నేత్రాలను దానం చేశారు. గుంటూరు శంకర కంటి వైదులు లక్ష్మి, నీరజ, రుతుజలు పావులూరు వచ్చి సుబ్బరావమ్మ కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు కుటుంబ సభ్యులు రాఘవరెడ్డి, రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ పులఖండం బద్రిరెడ్డిలను రోటరీక్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భవనం అంజిరెడ్డి, కరి కమలేశ్వరరావు అభినందించారు.



సుబ్బరావమ్మ (ఫైల్)



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యులు

గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

ప్రజాశక్తి-నిజాంపట్నం

పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పక వేయించాలని నిజాంపట్నం పశు వైద్యాధికారి డాక్టర్ జి శివకుమారి తెలియజేశారు. శుక్రవారం మండలంలోని పల్లపట్ల గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 4 నెలలు పైబడిన 54 దూడలకు, 96 గేదలకు, 13 ఆవులకు మొత్తం 163 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. పశువులకు గాలి కుంటు వ్యాధి సోకడం వలన పాల సామర్థ్యం తగ్గడంతో పాటు చూడి కట్టడం తగ్గుతుందని చెప్పారు. చూడి గేదలకు ఈ వ్యాధి సోకితే ఈసుకుపోతాయని, ఎద్దులకైతే బండి లాగే సామర్థ్యం తగ్గుతుందని చెప్పారు. అందుకనే ముందు జాగ్రత్తగా ప్రభుత్వమే ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ అవకాశాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకొని తమ పశువులను వ్యాధుల నుంచి రక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ షేక్ కరిష్మాబీ, గోపాల మిత్రలు పి శ్రీనివాసరెడ్డి, డి రమేష్ రైతులు పాల్గొన్నారు.



పొదిలి బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో సిలువ యాత్ర

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

ప్రజాశక్తి-పొదిలి

గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా పొదిలిలో సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవులు ఉపవాసంతో ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు సిలువపై పలికిన 7 మాటలను గురించి చర్చి సభ్యులు ఉపదేశించారు. సహాయ సంఘకాపరి రెవరెండ్ జి సురేష్ కుమార్ మొదటి మాటను గురించి బోధించగా చివరి 7వ మాటను గురించి ప్రధాన సంఘకాపరి రెవరెండ్ టీ జాన్‌విక్టర్ బోధించారు. అనంతరం భక్తులకు చల్లని పానీయాలు అందించారు. నేతపాలెం చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. పాస్టర్ కాంతారావు, పెద్దలు విమలమ్మ, యేసుక్రీస్తు శిలువ ధ్యానం గురించి భక్తులకు దైవ సందేశాన్ని బోధించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆయా చర్చిల కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి యవ్వనస్థులు జాతీయ రహదారి వెంబడి వాహన దారులకు, ప్రజలకు చల్లని పానీయాలు అందించారు.

రేపల్లె: మండలంలోని ఇసుకపల్లి క్రీస్తు లూథరన్ చర్చిలో వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ అబ్రహాం ప్రసంగిస్తూ శిలువపై క్రీస్తు పలికిన ఏడు మాటలు గూర్చి భక్తులకు ఉపదేశించారు. గత 39 రోజులుగా క్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలు చేస్తున్నారు. నేటితో ఉపవాస ప్రార్థనలు ముగిశాయి. దీంతో చర్చి ఆవరణలో బెల్లంతో తయారు చేసిన పానకాన్ని భక్తులకు అందజేశారు.



ప్రార్థనలు నిర్వహిస్తున్న పాస్టర్



మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

చెత్తసేకరణ పన్ను వసూలు దుర్మార్గం

- 9న మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన

- ఆస్తి పన్ను వ్యతిరేక జెఎసి నిర్ణయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆస్తి పన్ను పెంపుదల, ఆస్తి పన్నులో చెత్త సేకరణ పన్ను చేర్చి వసూలు చేయడం దుర్మార్గమని ఆస్తిపన్ను వ్యతిరేక ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ విషయమై ఆస్తి పన్ను వ్యతిరేక జెఎసి ఆధ్వర్యంలో స్థానిక ఎల్‌బిజి భవన్‌లో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి కమిటీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ సుబ్బారావు అధ్యక్షత వహించి.. మాట్లాడారు. ఒంగోలు నగరంలో ఆస్తి పన్ను పెంపుదల చెత్త సేకరణ విధింపు, డ్రైనేజీ పన్ను, మంచినీటిపన్ను పెంపుదల చేసి 2022 ఏప్రిల్ నుండి వసూలు చేశారన్నారు. మరలా ఈ సంవత్సరం ఆస్తి పన్ను పెంపుదల, ఆస్తి పన్నులు కలిపి చెత్త సేకరణ పన్ను విధించారన్నారు. పౌర సంఘాల సమైక్య జిల్లా నాయకులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గత సంవత్సరం జీవో 196 197 జారీ చేసి పన్ను వసూలు చేస్తున్నారని, అభివృద్ధి కోసం పన్ను వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారని, పట్టణ సంస్కరణలు చేపడితే కేంద్ర ప్రభుత్వం అప్పులు ఇస్తామని చెప్పారని, ఇందుకోసం సంస్కరణ పేరుతో పన్నులు విపరీతంగా పెంచుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఒంగోలు నగరపాలక సంస్థ అభివద్ధి కోసం నిధులు కేటాయించలేదని, ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఐక్య కార్యాచరణ కమిటీ కార్యదర్శి జి. రమేష్ మాట్లాడుతూ ఆస్తి పన్నులో చెత్త సేకరణ పన్ను కలపవద్దని, చెత్త సేకరణ పన్నులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చెత్త సేకరణ పన్ను రాజ్యాంగ విరుద్ధమని, ఆశీలును తగ్గించాలన్నారు. ఆశీలు కాంట్రాక్టర్ల ఆగడాలు అరికట్టాలని, ట్రేడ్ లైసెన్స్ పన్ను తగ్గించాలని, బిల్డింగ్ ప్లాన్స్, బిల్డింగ్ పన్ను విధింపులలో రాజకీయ, అధికారుల అవినీతిని అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రకాశం జిల్లా అభివద్ధి కమిటీ అధ్యక్షుడు టి.గోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఈ అంశాలపై మున్సిపల్ కార్యాలయం వద్ద ఈ నెల 9న నిరసన తెలిపి.. అధికారులతో రాయబారం నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసింది. సమావేశంలో పౌర సమాజం జిల్లా కన్వీనర్ జి.నరసింహారావు, సిఐటియు నగర నాయకులు దామా శ్రీనివాసులు, ఒంగోలు సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు, జి.ఉదయ భాస్కర్, ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి, కెవిపిఎస్ నగర నాయకులు అత్తంటి శ్రీనివాసులు, సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, జెవివి జిల్లా కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి పి.కిరణ్, పౌర సంఘాల సమైక్య నాయకులు దారా వెంకటేశ్వర్లు, బి వెంకా రెడ్డి, ఏ విజయ్‌బాబు, డి నారాయణ పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఐఎంఎ ప్రతినిధులు

నడక ఆరోగ్యానికి మంచిది

- ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ జాలాది మణిబాబు - ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆరోగ్యమే మహాభాగ్యమని, నడక ఆరోగ్యానికి మంచిదని ఐఎంఎ ఒంగోలు అధ్యక్షులు డాక్టర్ జాలాది మణిబాబు పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు ఐఎంఎ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులో పాదయాత్ర చేపట్టారు. ఆరోగ్యం పట్ల సమాజానికి అవగాహన కల్పించారు. డాక్టర్ జాలాది మణిబాబు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదమైన అందరికి ఆరోగ్యం సాధించటానికి ఐఎంఎ వైద్యులందరూ ప్రతినబూనాలన్నారు. ఒత్తిడి నుండి దూరమవటం, మనో ఉల్లాసానికి వ్యాయామం చేస్తూ స్నేహితులతో సంతోషంగా గడపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ రంగనాథ్‌బాబు, కోశాధికారి డాక్టర్ కష్ణ. సమన్వయకర్త డాక్టర్ వీరయ్య చౌదరి, డాక్టర్ జయశేఖర్, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ జాకబ్, డాక్టర్ కమల, డాక్టర్ రోహిణి, డాక్టర్ సునీత, డాక్టర్ హిమబిందు, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ కె. సీతారామయ్య, డాక్టర్ నాగయ్యనాయుడు, డాక్టర్ జయకిషోర్ పాల్గొన్నారు.



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న మంత్రి సురేష్



కళ్యాణ వేడుకను తిలకిస్తున్న భక్త జనం

వైభవంగా 'చెన్నకేశవ' కల్యాణోత్సవం

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి కళ్యాణ వేడుక శుక్రవారం తెల్లవారుజామున వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి కళ్యాణ వేడుక తిలకించేందుకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌తో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డితో పాటు పలువురు ప్రముఖులు, అధికారులు కుటుంబీకులతో పాల్గొన్నారు. కళ్యాణ వేడుకలో తలంబ్రాల కార్యక్రమం కన్నుల పండుగలా జరిగింది. స్వామివారి కళ్యాణం తిలకించేదుకు పట్టణంలోని ప్రజలు తెల్లవారు జామునే వేలాదిగా చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు, ఇతర వేద పండితులతో కళ్యాణ వేడుక జరిపించారు. కళ్యాణ వేడుక ఏర్పాట్లలో ఎలాంటి లోపం తలెత్తకుండా ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు. ఈ వేడుకలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, ఎఎంసి చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, ఎస్ఎస్ వ్యవసాయ కళాశాల అధినేత నాదెళ్ల చంద్రమౌళి పాల్గొన్నారు. ఎలాంటి తొక్కిసలాట లేకుండా సిఐ ఎం.భీమానాయక్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ శశికుమార్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

14న ఇంకొల్లులో 'జై భీమ్.. జై టిడిపి'

- బహిరంగ సభను విజయవంతం చేయాలి - టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన 'జై భీమ్.. జై తెలుగుదేశం' బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14న సాయంత్రం 4 గంటలకు ఇంకొల్లులోని పర్చూరు రోడ్లో నిర్వహించి తలపెట్టిన 'జై భీమ్ జై తెలుగుదేశం' కార్యక్రమ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ నిరంకుశ వైఖరి అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వ అక్రమాలపై గర్జించేందుకు ఇంకొల్లులో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవతోటి నాగరాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవతోటి సుందర్రావు, ఇంకొల్లు నగర అధ్యక్షుడు వల్లేరు మార్కు, ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి అబ్దుల్ రజాక్, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



'జై భీమ్.. జై టిడిపి' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

'మా నమ్మకం నువ్వే జగన్ ' ప్రారంభం



సెల్‌ఫోన్‌కు స్టిక్కర్ అంటిస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో ఆర్చి బజారులో శుక్రవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ 'జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్' పేరిట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పలకరించారు. పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ప్రత్యేకంగా రూపొందించిన స్టికర్లను లబ్ధిదారుల ఇళ్లకు, సెల్‌ఫోన్లకు అంటించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపిలు దొంతా కిరణ్ గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, జడ్పి కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాములు నాయక్, క్రీడా వికాస కేంద్రం అభివృద్ధి కమిటి అధ్యక్షుడు నర్రెడ్డి వెంకటరెడ్డి, వైసిపి నాయకులు ఐవి సుబ్బారావు, ఐవి సత్యనారాయణ, పబ్బిశెట్టి శ్రీను, పిచ్చయ్య, బిటిబి మూర్తి, హనుమంతరావు, దండా బాదర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఒంగోలు నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి 32వ డివిజన్ గద్దలగుంటలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి గారు జగనన్న సచివాలయ మండల కన్వీనర్లు గహసారథులను వెంటబెట్టుకొని ప్రతి ఇంటికీ వెళ్లి..ప్రజలను పలకరించారు. అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో జగనన్న సచివాలయ కన్వీనర్లు, గహసారథులు, వాలంటీర్లు, పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాత్రికేయుల సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులు శేషగిరిరావు పాల్గొన్నారు.



గిద్దలూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా



ఒంగోలులో మాట్లాడుతున్న బాలినేని

గిద్దలూరు: పట్టణంలోని రాచర్ల రోడ్డులో గల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'జగనన్నే మా భవిష్యత్తు- మా నమ్మకం నువ్వే జగనన్న' అనే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అన్నా రాంబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గహసారథులతో కలిసి ఎమ్మెల్యే గిద్దలూరు నగర పంచాయతీ 10 సచివాలయం పరిధిలోని గృహాలను సందర్శించి.. వారి మద్దతు తెలుసుకొని.. వారి ఇంటికి స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బంగారు శీనయ్య పాల్గొన్నారు.